## క్లుప్తంగా

### ఘనంగా ఆరుద్ర నక్షత్ర పూజలు



ఛాయాసోమేశ్వరాలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

రామగిరి(నల్లగొండ): ఆరుద్ర నక్షత్రాన్ని పుర స్కరించుకొని పట్టణంలోని ఛాయాసోమేశ్వ రాలయం, తులసీనగర్ భక్తాంజనేయ స్వా మి దేవాలయంతో పాటు పట్టణంలోని పలు శివాలయాల్లో సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అన్నాభి షేకం, రుద్రాభిషేకం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఛాయా సోమేశ్వరాలయ చైర్మన్ గంట్ల అనంతరెడ్డి, అర్చకులు అజయ్, ఉద య్, జెల్లా మల్లికార్జున్ యాదవ్, చొక్కారపు వెంకన్న, మాధవి, వినోద్, ప్రీతి, ఏమారి రమా, మంతెన మాధవి, మమత, నవీన్, సురే ష్ పాల్గొన్నారు.

### విద్యార్థులకు అన్నదానం

నల్లగొండ టూటౌన్ : తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ జన్మదినం సం దర్భంగా నల్లగొండ పట్టణంలోని పానగల్‌లో గల చారుమతి అనాథ ఆశ్రమ విద్యార్థులకు సోమవారం బీఆర్ఎస్వీ నాయకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతకు ముందు బీట్ మార్కెట్ వద్ద ఉన్న శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి చల్లా కోటేశ్‌యాదవ్, దొడ్డి రమేష్, చామకూరి లింగ స్వామిగౌడ్, నోముల క్రాంతియాదవ్, సైదిరెడ్డి, మహేష్ పాల్గొన్నారు.

### శివనేనిగూడెంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే



శివనేనిగూడెంలో సర్వే చేస్తున్న అధికారులు

చిట్యాల: మున్సిపాలిటీలోని శివనేనిగూడెం(ఒ కటవ వార్డు)లో వార్డు అధికారులతో పాటు ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు సోమవారం సర్వే నిర్వహించారు. ప్రజాపాలనలో ఇచ్చిన దరఖాస్తుల ద్వారా ఇంటి స్థలాలున్న వారిని గుర్తించి ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారుల వివరాలు సేకరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ ఓబీసీ సెల్ అధ్యక్షుడు ఎడ్ల మహాలింగం, ఇం దిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు దాదే ఉపేందర్ రెడ్డి, గంగాపురం లింగస్వామి, మల్లబోయిన మౌనిక, నూతి రేణుక, నాయకులు రుద్రవరం సహదేవులు, రుద్రవరం స్వామి, నాగిళ్ల రాజు, లింగస్వామి పాల్గొన్నారు.

### ఎంపీ 'చామల'కు కృతజ్ఞతలు



విద్యుత్ దీపాలను చూపుతున్న నాయకులు

కేతేపల్లి : కేతేపల్లి మండలానికి రూ.5లక్షల విలువైన విద్యుత్ దీపాలను తన నిధుల నుంచి మంజూరు చేయడాన్ని హర్షిస్తూ కాంగ్రెస్ నాయకులు భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కు మార్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం విద్యుత్ స్తంభాలకు దీపాలు బిగించే కార్యక్ర మాన్ని ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినే టర్ అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి, జంగిటి వెం కటనర్సయ్య, జటంగి ముత్తమ్మ, బయ్య ముత్తయ్య, వెంకట్‌గౌడ్, వెంకటేశ్వర్లు ఉన్నారు

### టీజీజీవీబీగా మారనున్న ఏపీజీవీబీ



మాట్లాడుతున్న మేనేజర్ జగదీష్

మర్రిగూడ: భారత ప్రభుత్వ ఆర్థిక సేవల విభాగం ఆదేశానుసారం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు జనవరి 1నుంచి తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంకులో విలీనం కానుందని లెంకలపల్లి బ్రాంచ్ మేనేజర్ జగదీష్‌రెడ్డి తెలి పారు. సోమవారం ఆయన బ్యాంకులో మాట్లా డుతూ విలీనంలో ఏర్పడే సాంకేతిక సమస్యల కారణంగా ఈ నెల 28 నుంచి 31 బ్యాంకింగ్, ఆన్‌లైన్ లావాదేవీలు అందుబాటులో ఉండక పోవచ్చని తెలిపారు. ఖాతాదారులు ఈనెల 27లోపు అత్యవసర లావాదేవీలు పూర్తి చేసు కోవాలని, జనవరి 1నుంచి పూర్తిస్థాయి సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

### విద్యార్థులకు అభినందన



ప్రతిభ చూపిన విద్యార్థులతో శ్రీనివాసులు

చండూరు : మండల కేంద్రంలోని ఎస్ఎస్ కరాటే జిమ్నాస్టిక్ అకాడమీ ఆధ్వర్యంలో బెల్ట్ ఎగ్జామినర్ షూటోకాన్ ఏపీ, తెలంగాణ చీఫ్ రాపోలు సుదర్శన్ మాస్టర్ సమక్షంలో జరిగిన బెల్ట్ గ్రేడింగ్ పరీక్షల్లో 50మంది విద్యార్థులు పాల్గొని ప్రతిభ చూపారు. వారికి ట్రస్మా జిల్లా అధ్యక్షుడు కోడి శ్రీనివాసులు, దోటి వెంకటేశ్ యాదవ్, ఎస్ఎస్ కరాటే జిమ్నాస్టిక్ అకాడమీ ఫౌండర్ కొల్లూరి నగేష్ తదితరులు సర్టిఫికెట్ లు ప్రదానం చేసి అభినందించారు.

# మీటర్ ఒకరిది.. సబ్సిడీ మరొకరికి !

- తప్పుల తడకగా 'గృహజ్యోతి' దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ
- నష్టపోతున్న అర్హులైన లబ్ధిదారులు
- మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యంతో నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యం



నల్లగొండ టూటౌన్ : అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలను పక్కాగా అమలు చేస్తామన్న కాంగ్రె స్ ప్రభుత్వ హామీల్లో ఒకటైన గృహజ్యోతి పథక లక్ష్యం నీరుగారుతోందనే విమర్శలు వినిపిస్తు న్నాయి. మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ఒకరికి అందాల్సిన సబ్సిడీ మరొకరికి అందు తున్న విషయం నల్లగొండ పట్టణంలో వెలుగు లోకి వచ్చింది. అధికారంలోకి వస్తే గృహజ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ ఇస్తా మని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రక టించి అమలు చేస్తోంది.

**ఆధార్, ఫోన్ నంబర్ చూడకుండా..**

నల్లగొండలోని ఆర్టీసీ కాలనీకి చెందిన పోలిశెట్టి లూర్థుమేరి, శాంతినగర్‌కు చెందిన పోలి శెట్టి మేరి గృహజ్యోతి పథకానికి దరఖాస్తు చేసుకున్నారు. అప్పటి నుంచి ఆర్టీసీ కాలనీకి చెందిన పోలిశెట్టి లూర్థుమేరికి గృహజ్యోతి పథకం కింద సబ్సిడీ రావ డంతో ఫ్రీ కరెంట్ అందింది. శాంతినగర్‌కు చెందిన పోలిశెట్టి మేరి తనకు గృహజ్యోతి పథకం వర్తిం చడం లేదని మున్సిపల్ కార్యాలయంలో సంప్రదిం చింది. అయితే, ఆమె దరఖాస్తులో ఏలాంటి వివ రాలు లేకున్నా లూర్థుమేరి మీటర్ నంబర్‌ను మేరికి సంబంధించిన వివరాల్లో నమోదు చేశారు. దాంతో ఒకరికి అందాల్సిన ఉచిత కరెంట్ మరొకరికి అందు తుండగా అసలు మీటర్ నంబర్ ఉన్న లబ్దిదారు నష్టపోతున్నారు. మున్సిపల్ సిబ్బంది ఆధార్, ఫోన్ నంబర్ ఆధారంగా చూడకుండా పేరుతో సెర్చ్ చేయడంతోనే ఈ తప్పు జరిగినట్లు చెబుతున్నారు. ఒక సారి మార్పు చేసిన తర్వాత మూడు నెలల వరకు సరి చేసే అవకాశం లేదు. ఇటీవలనే ఈ మార్పు జరగడంతో మరో మూడు నెలల వరకు మార్చే వీలుండదని, అప్పటి వరకు ఆగాల్సిందేనని మున్సిపల్ సిబ్బంది చెబుతున్నారు. సిబ్బంది పొర పాటు కారణంగా చాలా మందికి గృహజ్యోతి పథకం వర్తించడం లేదని పలువురు మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరిగిపోతున్నారు.

**పొరపాటును సరిచేయాలి**



ప్రభుత్వం ఇస్తున్న ఉచిత కరెంట్ తమకు వచ్చింది. ఎందుకు మార్పు చేశారో తెలియదు కానీ నవంబర్ నెలకు సంబంధించిన కరెం ట్ బిల్లు వచ్చింది. తమ ఇంట్లోని కరెంట్ మీటర్ నంబర్‌ను మరొకరికి వేయడంతో బిల్లు వచ్చినందున దానిని సరి చేయాలి.

– పోటిశెట్టి లూర్థుమేరి, నల్లగొండ

## చెవిలో పూలు పెట్టుకుని సమగ్ర శిక్షా ఉద్యోగుల నిరసన



కలెక్టరేట్ ఎదుట చెవిలో పూలు పెట్టుకుని దీక్షలో కూర్చున్న సమగ్ర శిక్షా ఉద్యోగులు

నల్లగొండ టౌన్: తమ న్యాయమైన డిమాండ్లు నెర వేర్చాలని కోరుతూ సమగ్ర శిక్షా ఉద్యోగులు కలెక్ట రేట్ ఎదుట చేపట్టిన దీక్షలో ఏడో రోజు సోమవారం చెవిలో పూలు పెట్టుకుని నిరసన తెలిపారు. ఈ సం దర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ సమగ్ర శిక్షా ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. ప్రతి ఉద్యోగికి జీవిత బీమా, ఆరోగ్య బీమా కల్పించాలని కోరారు. ప్రభుత్వం హామీ ఇచ్చేవరకు నిరవధిక దీక్షను కొనసాగిస్తా మని స్పష్టం చేశారు. సమగ్ర శిక్షా ఉద్యోగుల దీక్షకు మహిళా ఉద్యోగులు, తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అం డ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్, ఉపాధ్యాయ సం ఘాలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు మద్దతు తెలిపారు. దీక్షలో సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మొలుగూరి కృష్ణ, బొమ్మగాని రాజు, క్రాంతికుమార్, కంచర్ల మహేందర్, డి.నీలాంబరి, కొండ చంద్రశేఖర్, గుమ్మల మంజులారెడ్డి, సావిత్రి, పుష్పలత, సాయిల్, వెంకట్, వెంకటే శ్వర్లు, ఎర్రమల్ల నాగయ్య, చందపాక నాగరాజు, బంటు రవి, లలిత, కొండయ్య, యాదయ్య, యాట వెంకట్, వెంకటేశ్వర్లు, ధార వెంకన్న, శ్రీనివాస్, రమేష్, వసంత, సుజాత పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాల్లో ముందంజ.. అభినందనీయం



మెటీరియల్ పంపిణీలో పాల్గొన్న క్లబ్ సభ్యులు

నకిరేకల్: సేవా కార్యక్రమాల్లో లయన్స్ క్లబ్ మం దుంజలో ఉండటం అభినందనీయమని ఆ క్లబ్ డిస్ట్రిక్ ప్రతినిధి రేపాల మదన్‌మోహన్ అన్నారు. నకి రేకల్ లయన్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఆయన స్వగ్రామం మంగళపల్లితో పాటు, నకిరేకల్, తాటి కల్ జెడ్పీ హైస్కూల్, నకిరేకల్ బాలికల ప్రాథమిక పాఠశాలల్లో ఒక్కో పాఠశాలకు రూ.10 వేల చొప్పున విలువ చేసే స్పోర్ట్స్ మెటీరియల్‌ను సోమ వారం పంపిణీ చేసి మాట్లాడారు. విద్యార్థులు విద్య తో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు. క్లబ్ అధ్యక్షుడు ప్రకాష్‌రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో ఎంఈఓ మేకల నాగయ్య, క్లబ్ డిస్ట్రిక్ ప్రతినిధి డాక్టర్ మోహన్‌రెడ్డి, నవ్య క్లబ్ అధ్య క్షురాలు ఎస్.రమాదేవి, సెంటినియల్ క్లబ్ అధ్య క్షుడు వంటిపాక సోమేష్, ప్రతినిధులు కందాల పాపిరెడ్డి, ఎన్.రాంమోహన్‌రావు, గుడిపూడి వెంక టేశ్వరావు, యల్లపురెడ్డి యాదగిరిరెడ్డి, రఘునమ్మ, దుస్స సత్యనారాయణ, ఆయా పాఠశాల హెచ్ఎం లు రాములు, వీరారెడ్డి పాల్గొన్నారు.

## నీలగిరి వాసులకు జాతీయ అవార్డులు





ఢిల్లీలో అవార్డు అందుకుంటున్న కొండేటి నివాస్, చింతల యాదగిరి

రామగిరి(నల్లగొండ): వివిధ రంగాల్లో విశిష్ట సేవ లు అందిస్తున్న నీలగిరి వాసులకు జాతీయ అవార్డు లు దక్కాయి. పట్టణానికి చెందిన చిత్రకారుడు కొం డేటి నివాస్‌కు జాతీయ కళారత్న, చింతల యాద గిరికి జాతీయ సాహిత్య రత్న అవార్డు సోమవారం ఢిల్లీలో బహుజన సాహిత్య అకాడమీ వారు అందజే శారు. కళా రంగాల్లో అందించిన సేవలకు అవార్డు లు ప్రదానం చేశారని నివాస్, యాదగిరి తెలిపారు.

## బహిరంగ సభ కరపత్రాలు ఆవిష్కరణ

మర్రిగూడ : శతాబ్ది ఉత్సవాల్లో ఈ నెల 30న నల్లగొండలో నిర్వహించే సీపీఐ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల సహాయ కార్యదర్శి బూడిద సురేష్ కోరారు. సోమవారం మం డల కేంద్రంలో బహిరంగ సభ కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో పొట్ట యాదగిరి, మేతరి యాదయ్య, పున్నం లక్ష్మయ్య, ఇస్కిళ్ల మహేందర్, పొట్ల అశోక్, అయితగోని కృ ష్ణయ్య, గోగు శేఖర్, యాట గిరి, పొట్ట గణేష్, బూడిద వినోద్, గోల్కొండ సత్తయ్య పాల్గొన్నారు.

కనగల్ : నల్లగొండలో ఈనెల 30న జరిగే సీపీఐ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పబ్బు వీరస్వామి కోరారు. సోమవారం కనగల్‌లో బహిరంగ సభ కర పత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమం లో సీపీఐ మండల కార్యదర్శి గంట సత్యనారాయ ణ, జోగు సురేందర్, దోటి పాండారి, తొరకొప్పుల నాగయ్య పాల్గొన్నారు.

## చందుపట్లలో ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం



చందుపట్లలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

నకిరేకల్ : నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామం లోని సీతారామచంద్ర స్వామి దేవాలయంలో సోమవారం ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభమ య్యాయి. గోదా భక్త మండలి ఆధ్వర్యంలో శ్రీరం గనాథ స్వామి గోదాదేవి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. కార్యక్రమంలో అలయా చైర్మన్లు మేడవరపు కిషన్‌రావు, మంగినప ల్లి వెంకటయ్య, గోదా భక్తమండలి సభ్యులు మం గినపల్లి సంప్రద, మామిల్ల నాగమణి, పోనుగోటి రాజేశ్వరి,కల్కూరి సూర్యకళ పాల్గొన్నారు.

## 'దళితబంధు' అమలు చేయాలి

నకిరేకల్ : ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు దళితబం ధు పథకాన్ని అమలు చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రదాన కార్యదర్శి పాలడుగు నాగర్జున డిమాండ్ చేశారు. నకిరేకల్‌లోని సీపీఎం కార్యలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు దళితబంధు పథకం కింద రూ.12 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చిందని గుర్తుచే శారు. వెంటనే పథకం విది విధానాలు ప్రకటిం చాలని కోరారు. సమావేశంలో సంఘం జిల్లా ఉపా ధ్యక్షుడు వంటిపాక కృష్ణ, నాయకులు వెంకన్న, జమదగ్ని, బొజ్జ రాములు పాల్గొన్నారు.

## విద్యుత్ ఏఈకి వినతి



ఏఈకి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

మునుగోడు: మండలంలోని కల్వకుంట్ల గ్రామంలో కొంత కాలంగా నెలకొన్ని ఉన్న విద్యుత్ సమస్య పరిష్కరించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం విద్యుత్‌శాఖ మండల ఏఈ సురేష్‌కు వినతి పత్రం అందచేశారు. ప్రధానంగా నివాసగృ హాల మధ్య ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్లతో పాటు లూజ్‌లైన్లు సరిచేయాలని కోరారు. వినతిప త్రం అందజేసిన వారిలో డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి, వరికుప్పల ముత్యా లు, జిలపల్లి యాదయ్య, పగిళ్ల మధు, పగిళ్ల యాదయ్య తదితరులు ఉన్నారు.

## కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్రం

మిర్యాలగూడ : కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కు లను కాలరాస్తూ కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తుం దని ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వస్కుల మట్టయ్య అన్నారు. సోమవారం సబ్ కలె క్టర్‌నారాయణ్ అమిత్‌కు ఆయన వినతిపత్రం అం దజేసి మాట్లాడారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవే ట్‌పరం చేస్తూ కార్మికుల చట్టాలను కేంద్రం కాల రాస్తుందన్నారు. కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేసి కార్మికులకు సం క్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమం లో ధీరావత్ మోహన్‌నాయక్, వస్కుల సైదమ్మ, పోతుగంటి కాశీ, కిరణ్, భరత్ పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల నిరసన

త్రిపురారం : టీఎస్ మోడల్ స్కూల్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యలు పరిష్కరిం చాలని కోరుతూ త్రిపురారం మండలం కంపాసా గర్ పంచాయతీ పరిధిలోని టీఎస్ మోడల్ స్కూల్ లో సోమవారం భోజన విరామ సమయంలో ఉపా ధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. పీఎంటీఏ టీఎస్ నేతలు మాట్లాడుతూ.. మోడల్ స్కూళ్లను విద్యాశాఖలో విలీనం చేసి 010 పద్దు కింద వేతనాలు చెల్లించాలన్నారు. హెల్త్ కార్డు లు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు ఉన్నారు.

## నకిరేకల్‌లో ఘనంగా 'మన అమ్మ- మన సారె'

నకిరేకల్ : నకిరేకల్‌లోని శ్రీ వీరబ్రహేంద్రస్వామి ఆలయంలో మన అమ్మ.. మన సారె వేడుకను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. అమ్మ వారికి సారెను స్థానిక కోలను యశోదశ్రీనివాస్‌లు స్వగృహం నుంచి మూసీ రోడ్డులోని వీరబ్రహ్మేంద్రే స్వామి ఆలయానికి తీసుకువెళ్లి సమర్పించారు. కార్యక్రమంలో శ్రీకనకదుర్గ అమ్మవారి ఆలయ కమిటీ చైర్ పర్సన్ బ్రహ్మదేవర పద్మావతి, అధ్యక్షు రాలు రావిరాల కవిత, చల్లరమాదేవి, మూడుదొడ్ల వెంకటలక్ష్మి, రజితా, విజమ్మ, ధనమ్మ, సుజాత, ప్రభ, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## 'డబుల్' ఇళ్లు స్వాధీనపర్చాలని ఆందోళన



కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న సీపీఎం నాయకులు, 'డబుల్' ఇళ్ల లబ్ధిదారులు

నల్లగొండ టౌన్: నల్లగొండలో లాటరీ పద్ధతిన ఎం పిక చేసిన డబుల్ బెడ్ రూం ఇళ్లను లబ్ధిదారులకు వెంటనే స్వాధీనపర్చాలని సీపీఎం పట్టణ కార్యద ర్శి దండంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో లబ్ధిదారులతో కలిసి సోమవారం కలెక్టర్ కార్యా లయం ఎదుట చేపట్టిన ఆందోళనలో ఆయన మాట్లాడారు. లాటరీ పద్ధతిలో 552 లబ్ధిదారులను ఎంపిక చేశారని, కానీ వారికి ఇప్పటివరకు ఇళ్లు స్వాధీనపర్చలేదని తెలిపారు. అనంతరం కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతిపత్రం అందజేశారు. కార్యక్ర మంలో సీపీఎం నాయకులు ఎండీ సలీం, తుమ్మల పద్మ, అద్దంకి నరసింహ, కోట్ల అశోక్ రెడ్డి, గాదే నరసింహ, అవుట రవీందర్, ఊట్కూరి మధుసూ దన్‌రెడ్డి, గంజి నాగరాజు, లబ్ధిదారులు ఎస్కే లతీఫ్, లక్ష్మమ్మ, గుండ్ల స్వరూప, యాదమ్మ, సం తోష్, ఝాన్సీ, ఎండీ సుల్తాన్, అలివేలు, జహం గీర్, గణేష్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా ప్రతిభను వెలికితీసేందుకే 'సీఎం కప్'

- మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్‌రాజు



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న డీఎస్పీ రాజశేఖర్‌రాజు

మిర్యాలగూడ టౌన్ : పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మట్టిలో మాణిక్యంలాంటి క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకు ఈ సీఎం కప్ క్రీడలు దోహదపడ తాయని మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్‌రాజు అన్నారు. సోమ వారం మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంపులో జిల్లా క్రీడల అభివృద్ధి అభివృ ద్ధి అధికారి నర్సిరెడ్డి ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా స్థాయి బాలబాలికల క్రీడాకారులను ఎంపిక చేశారు. ఈ నెల 18వ తేదీ నుంచి 21వ తేదీలో వరకు గచ్చిబౌలిలో జరగనున్న పేస్‌బాల్ రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను మిర్యాలగూడ డీఎస్పీ పరిచయం చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో పట్టుదల, కృషి ఉంటే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగ లుగుతారన్నారు. జిల్లా నుంచి ఏ విధంగా జట్టుకు ఎంపికయ్యారో అదే రీతిలో రాష్ట్ర స్థాయిలో కూడా ప్రతిభను కనబర్చిన మంచి గుర్తింపును తీసుకు రావాలన్నారు. కార్యక్రమంలో బేస్ బాల్ అసోసి యేషన్ కార్యదర్శి చిర్ర మల్లేష్ యాదవ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, బాక్సింగ్ జిల్లా అసోసియేషన్ కార్యదర్శి రవీందర్ గౌడ్, కౌన్సిలర్ జానీ, దామరచర్ల మాజీ సర్పంచ్ బంటు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప పడిపూజా మహోత్సవం



నల్లగొండ : పూజలో పాల్గొన్న భక్తులు



నకిరేకల్‌లో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని పద్మానగర్‌లో అయ్యప్ప స్వామి పడిపూజ మహో త్సవం శ్రీ శబరి గిరీశా స్వచ్ఛంద సేవా పీఠం గురు స్వామి మేడం విశ్వప్రసాద్ బృందంచే సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అభిషేకములు,పూజలు చేశారు. హరి హర భజన మండలి కలిశన్ అశోక్ కుమార్ భజనలు చేశారు. హరి ఓం మార్బుల్స్ యజమాని బండారు వార ణాసి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. కార్యక్రమం లో బీజేపీ ఫ్లోర్ లీడర్ బండారు ప్రసాద్, కౌన్సిలర్ గుర్రం ధనలక్ష్మి వెంకన్న, రవికాంత్ దేవేందర్ శోభన్ శంకర్ పవన్ గోవర్ధన్ పాల్గొన్నారు.

నకిరేకల్ : నకిరేకల్‌లోని శ్రీ ఐశ్వర్యసాయి మం దిరంలో సాయి స్వాముల మండల పూజా మహో త్సవం సోమవారం ఘనంగా జరిగింది. టీపీసీసీ నేత దైద రవీందర్ పాల్గొని స్వాముల మండల పూజకు రూ.5116 సహాయం అందజేశారు. కార్య క్రమంలో ఆలయ చైర్మన్ వనమా వెంకటేశ్వర్లు, ప్రతినిధులు యాట మధుసూదన్‌రెడ్డి, ఉప్పల వేం కటరమణ, సాయి స్వాములు పాల్గొన్నారు. నకిరేక ల్‌లోని అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్వహిం చిన మండల పూజలో రవీందర్ పాల్గొన్నారు.

**మాలధారులకు అన్నదానం**

మునుగోడు: మండలంలోని అయ్యప్ప, శివ మాల ధారులకు సోమవారం మాజీ కోఆప్షన్ సభ్యుడు పాలకూరి నర్సింహగౌడ్ అన్నదానం చేశారు. కార్య క్రమంలో బొడ్డు యాదయ్య, సాగర్ల లింగస్వామి, జక్కలి శ్రీను, వెంకటేశ్వర్లు విజయ్ పాల్గొన్నారు.

**చెర్వుగట్టులో ఇరుముడి మహోత్సవం**

నార్కట్‌పల్లి : అయ్యప్ప మాలధారులది కఠోర దీ క్ష అని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని చెర్వుగట్టు గ్రామంలో సోమవారం అయ్యప్ప మాలధారుల ఇరుముడి మహోత్సవం నిర్వహించా రు. కార్యక్రమంలో రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి పాల్గొన్ని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు మల్గ బాలకృష్ణ, రమణ, గురుస్వామి గడుసు శశిధర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, కోటి ఉన్నారు.




మునుగోడు: అన్నదానం చేస్తున్న నర్సింహగౌడ్




ఇరుముడి మహోత్సవంలో ఆర్. మల్లికార్జున్‌రెడ్డి

# చివరి మజిలీ కష్టాలు



కేతేపల్లి మండలం కొప్పోలు గ్రామంలో ప్రారంభానికి నోచని వైకుంఠధామం



ఇనుపాముల గ్రామంలో నిర్వహణ లేక స్నానాల గది చుట్టూ పెరిగిన మొక్కలు

- వైకుంఠధామాల్లో సౌకర్యాలు కరువు
- విద్యుత్, నీటి సదుపాయం లేక తప్పని ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు
- అంత్యక్రియల నిర్వహణకు అవస్థలు పడుతున్న ప్రజలు

కేతేపల్లి: గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో దహన సం స్కారాలకు ప్రజల ఇబ్బందులు తొలగించేందుకు గత ప్రభుత్వం ప్రతి పంచాయతీల్లో వైకుంఠధా మాలను నిర్మించాలని నిర్ణయించింది. ఉపాధిహా మీ పథకానికి అనుసంధానం చేస్తూ వీటి నిర్మా ణాలకు నిధులు మంజూరు చేసింది. ప్రభుత్వ నిర్ణయం ఘనంగా ఉన్నా క్షేత్రస్థాయిలో సౌకర్యా లు కల్పించడంలో అధికారులు విఫలమవుతు న్నారు. వైకుంఠధామాలను నిర్మించిన అధికారు లు వాటిలో నీటి సౌకర్యం, విద్యుత్ ఇతర మౌలిక వసతులు కల్పించకపోవడంతో బాధిత కుటుం బాలు ఇబ్బందులు పడుతున్నాయి.

**నిర్మాణాలు ఇలా..**

మండలంలోని 16 గ్రామ పంచాయతీల్లో గత ప్రభుత్వం వైకుంఠధామాలు నిర్మించింది. వీటి కోసం ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.10.70లక్షలు కేటాయించింది. ఈనిధులతో మహిళలు, పురుష లకు వేర్వేరుగా మరుగుదొడ్లు, స్నానపు గదుల నిర్మాణాలు చేపట్టారు. అంతే కాకుండా వైకుంధా మానికి వచ్చే మృతుల బంధువులు, వృద్ధులు వేచి ఉండేందుకు షెడ్ల నిర్మాణం, మృతదేహాలను కాల్చేందుకు రెండు ప్లాట్‌ఫారాలు, దింపుడు కళ్లెం దిమ్మెలు నిర్మించాలని ప్రతిపాదించారు. అయితే నిధుల లేమితో పలు గ్రామాల్లో వైకుంఠధామ నిర్మాణ పనులు అసంపూర్తిగా ఉన్నాయి. మరికొన్ని చోట్ల సౌకర్యాలు కల్పించక పోవడంతో ఇంత వరకు ప్రారంభానికి నోచుకోలేదు. ప్రస్తుతం వాటి నిర్వహణ సరిగా లేకపోవటంతో బాధిత కుటుంబాలకు అంత్యక్రియల నిర్వహ ణకు ఇబ్బందులు తప్పడం లేదు.

**భారంగా మారిన నిర్వహణ**

గ్రామాల్లో నిర్మించిన వైకుంఠధామాల నిర్వహణ బాధ్యత పూర్తిగా గ్రామపంచాయతీలే చూసు కోవాల్సి ఉంది. పంచాయతీలలో నిధుల లేమితో వాటి నిర్వహణ ప్రస్తుతం భారంగా మారింది. మం డలంలోని 16 గ్రామ పంచాయతీలకు గాను భీమారం, చెర్కుపల్లి, కొత్తపేట, కొర్లపహాడ్, చీకటి గూడెం గ్రామాల్లో మాత్రమే వైకుంఠధామాలను ప్రజలు వినియోగిస్తున్నారు. మిగిలినచోట్ల నిర్మిం చిన నాటి నుంచి వినియోగంలో లేకపోవటంతో మొక్కలు, కంపచెట్లు మొలిచాయి. కొన్ని చోట్ల వైకుంఠధామాల్లో కనీసం బోరు సౌకర్యం ఏర్పాటు చేయలేదు. దీంతో మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించిన అనంతర స్నానాలు, కాళ్లు చేతులు కడుక్కునేందుకు నీటి వసతి లేక బాధిత కుటుం బాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. సొంత ఖర్చులతో ట్యాంకర్లను తెప్పించుకునే పరిస్థితి నెల కొంది. మరికొన్ని చోట్ల దాతలు, పంచాయతీలు ఉచితంగా నీటి ట్యాంకర్లను సరఫరా చేస్తున్నారు. మరి కొన్ని చోట్ల నిర్వహణ లేకపోవటంతో గదు లకు ఏర్పాటు చేసిన తలుపులు, కిటికీలను దుండ గులు ఎత్తుకెళ్లారు. కుళాయిలను పగుల గొట్టడంతో స్నానాలు చేయటానికి ఇబ్బందులు ఎదురవుతు న్నాయి. ముఖ్యంగా వైకుంఠధామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించక లేదు.

**వినియోగంలోకి తీసుకువస్తాం**



వైకుంఠధామాల నిర్వహణ బాధ్యత గ్రామ పంచాయ తీలపైనే ఉంది. కార్యదర్శు లు నిత్యం పర్యవేక్షించాలి. చాలా గ్రామాల్లో వైకుంఠధా మాలు వినియోగంలో ఉన్నాయి. కొన్ని చోట్ల సౌకర్యాలు లేకపోవటంతో వినియోగించడం లేదు. అన్ని చోట్ల సౌకర్యాలు కల్పించి వినియోగంలోకి తీసుక వచ్చేలా చర్యలు తీసు కుంటాం.

– నివాసరావు, ఎంపీడీఓ, కేతేపల్లి